# జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

బుచ్చిరెడ్డికి వంద ఎకరాల పొలం ఉంది.

జానకయ్యకు లక్షలు విలువ చేసే మేడ ఉంది.

సుబ్బిశెట్టి గల్లాపెట్టె నిండా డబ్బు ఉంది.

ఎంకమ్మకు కొడుకున్నాడు...

శాంతమ్మకు మెడనిండా సొమ్ము లున్నాయి. శాంతమ్మ చేతులకు బంగారు గాజులున్నాయి. పార్వతమ్మకు ముత్యాల ఒడ్డాణం ఉంది. ఎంకమ్మకు కొడుకున్నాడు.

గుడిసెలు ఎరుపు దుస్తులేసుకొని.... వాకిళ్ళ ముగ్గులు నవ్వుతో.... మరునాడు గుమ్మాల మావిడి తోరణాలు ఊగుతాయి.

తెల్లవారితే పండుగ ...

ఊరంతా సందడి....

తెలుగు నేలంతా సందడి—

ఎంకమ్మ మొహానికి వెలుగొచ్చింది. ఎంకమ్మ కళ్లలో మాటిమాటికి ముత్యాలు ఊరుతున్నాయి. ఎంకమ్మకు తన కొడుకు మొగిలయ్య రేపు పట్నం నుండి వస్తాడని తెలిసింది....

రేపు పండుగ.

నిన్న కూలి దొరకక తిరిగొస్తున్న ఎంకమ్మకు వినాయకరావు కనిపించాడు. పక్కకు ఒదిగి నిల్చింది.

ఎంకమ్మను ఎగాదిగా చూసి—

"పట్నంల మీ వోడు కనిపించిండె—" అని నవ్వి— "ఉద్యోగం చేస్తాండు- రేపు వొస్తాడ్లే-" అన్నాడు.

ఆ చల్లని మాట సెప్పిన దొరవారికి చేతులెత్తి దండం పెట్టింది ఎంకమ్మ.

కంటినిండా నిద్రమాని, కడుపునిండా తినడం మాని....కొడుకే సర్వస్వం అని రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి కొడుకును చదివించింది.

పెద్దపంతులు "మీ అబ్బాయి చదువులో ఉషారున్నాడు ఎంకమ్మా-" అని చెబితే సంబరపడింది. ఊరి బడిలో

## సదానంద శారద



చదువు పూర్తికాగానే పై చదువులకు పట్నం పంపించింది.

అమ్మ కుండా మిగిలినవి గుడిసె, మట్టి కుండలు.... కంచుడు.

షావుకారు కాళ్ళు పట్టుకుంది. అప్పులు చేసింది. అవమానాలు భరించింది. పండుగలు, పబ్బాలను తలపులోనే మిగుల్చుకుంది. నవ్వులను వాయిదా వేసుకుంది. విశ్రాంతిని వాయిదా వేసుకుంది. కళ్ళలో కొడుకునే నిలుపుకుంది. రేపు చెల్లెను వాడే చూసుకుంటాడు అనుకుంది.

"....ఉద్యోగం చెస్తాండు - రేపు వొస్తాడ్లే."

ఆ చల్లని మాట చెప్పిన దొరవారికి చేతులెత్తి దండం పెట్టింది.

పేరు పేరున దేవతలకు దండం పెట్టింది.

పెద్దపంతులు ఇంటికిపోయి వారి పాదాలకు మొక్కింది.

"అయ్యా.... మా మొగిలిగానికి నౌకరయిందట. ఇనాయకరావు దొరకు పట్నంల కల్సిండట...." ఆ మాట లంటుంటె ఆనందంతో ఎంకమ్మ నాలుక తడబడింది-

"అంతా మీ చలువ అయ్యా...."

"నాదేముంది ఎంకమ్మా.... అంతా వాడి కృషి ఫలితం. కష్టపడి చదువుకున్నాడు - వృద్ధిలోనికి వచ్చాడు-" అన్నారు పంతులుగారు-

"మీరు అచ్చరం ముక్కలుచెప్పి.... నా కొడుక్కు దారి చూపిండ్లయ్యా....

"నేను వాడికి చేసిందేమీ లేదు ఎంకమ్మా- నా ధర్మం నేను నిర్వర్తించాను అంతే- మొగిలయ్య ఉత్తరం రాశాడా?"

"లేదయ్యా- ఆడ కొత్తపనిగదా- ఎట్లున్నదో- తీరిందో లేదో- పండుగకు వొత్తనని దొరతో అన్నడట...."

"అట్లనా.... వచ్చినంక ఒకసారి రమ్మను...."

"నేను చెప్పాల్నా అయ్యా- ఊళ్ళెకు వచ్చిండంటె మిమ్మల్ని కలువకుంట ఉంటడా...."

"ఇప్పటికైనా నీ కూతుర్ని చదివించు ఎంకమ్మా-"


"వాని ఇట్టం ఎట్లుంటె గట్లనేకాని అయ్యా- నేను వద్దంటనా-"

"పెండ్లి పేరటం అని ఇప్పుడే తొందర పడకు- ఒక సంవత్సరం ఉద్యోగం చేశాక కొంచెం ఆర్థికంగా నిలదొక్కుకొని ఆ ప్రయత్నాలు చేయడం మంచిది...."

"నేను చేస్తననా వాడు చేసుకుంటడా బాంచెను.... మీ మాట వాని మాట ఒకటి...." రెండు చేతులు జోడించి చెప్పింది ఎంకమ్మ.

o o o

మొగిలయ్యకు ఉద్యోగం దొరికిందని విని—




"ఎంత కష్టపడితివక్కా ఓ పూట తిని ఓ పూట ఉపాసం ఉండి కొడుకును చదివిత్తివి ఇగ నీ కష్టాలు దాసినై విన్ను పూవుల్ల పెట్టుకోని సాత్తదే కొడుకు నువ్వు పడిన గోస మొగిలయ్యకు తెల్వదా" అంది ఎంకమ్మతో కూలిపనిచేసే చెంద్రమ్మ

"ఇంగ నీ సంసారం ఒడ్డునపడింది ఎంకమ్మా పొల్లగురించి బుగులు పడకు- ఇగ దాని అన్నే దాని సూసు కుంటడు-" అన్నాడు వెంకటాద్రి

"నీ పూలు దేవునికి ముట్టిన యక్కా" అంది పారెమ్మ

అన్నకు ఉద్యోగం దొరికిందని విని లత మనసు ఆనందంతో గంతులు వేసింది- చిరగబూసిన మోదుగు కొమ్మలా ఊగింది పెద్ద చెరువు మత్తడిలా ఎగిసిపడింది

మా అన్నకు నౌకరయింది మా అన్నకు నౌకరయింది అని పదే పదే అనుకుంది

ఇక సామాన్లు ఇవ్వడానికి సావుకారు ఈసడించడు

తలకు నూనె లేదని పక్కింటి పుల్లమ్మ వెక్కిరించదు

చింపుల బట్టల్ని చూసి ఉన్నమ్మలు ఎత్తిపొడవరు చూపుల బాణాలు వి లరు సానుభూతి ఒలకబోయరు

పెద్దింటి రంగమ్మ కూతురు లంగా ఓమ్మ పట్టుకుచ్చుల లంగా మీదికి నీల మనసు పోలేదు

షావుకారు చిన్నకూతురు పట్టమ్మ బంగారు పోగులు నీల కళ్ళలో మెదల లేదు

పొరుగింటి కామాక్షి పట్టా గొలుసులు, జేజమ్మ చేతి కడియాలు, పారెమ్మ చేసె రూపాయికి నాలుగు అరిసెలు నీలకు గుర్తురాలేదు

నాటేస్తూంటె నడుం నొచ్చి విల్ల్చిస్నందుకు తల్లి పడే తిట్లు గుర్తుకొచ్చాయి .

వడ్డీ ఇవ్వలేదని పాపయ్య తిట్టే బూతులు గుర్తుకొచ్చాయి

నాలుగేండ్లకింద మూలకు పడిన పలకా. పుస్తకాలు గుర్తుకొచ్చాయి

"నేను మళ్ల బడికి పోత. మా అన్న నన్ను పదివిస్తడు "

కూతురి కళ్ళలోని ఆనందాన్ని చూసి ఎంకమ్మ కళ్లు చెమర్చాయి

"అవ్వా- నీళ్లు తేనా?" అడిగింది నీల

"తేపో బిడ్డా "

కుండ తీసుకొని నీళ్ళకు వెళ్ళింది నీల

ఇదివరకు వాళ్ళ బావి నీళ్ళకు పోతే ఎదురింటి మల్లమ్మ నూరు తిట్టిపోసేది

ఒక్కసారి వెళ్ళగొట్టేది-

మల్లమ్మ ఇంటికి నీళ్ళకు పోవాలంటె నరకంలో అడుగుపెట్టినట్టుగా ఉండేది

కనురుకునేప్పటి ఆమె మొహం గుర్తుకొస్తె నీల జడుసుకునేది

"మంది కోసం బావి తవ్వకున్నమా! " అని తిట్టే మల్లమ్మకు పంటలిచ్చే పొలాలున్నాయి పాలిచ్చె బర్లున్నాయి వడ్డీకిచ్చే డబ్బుంది నీలను చూస్తే కోపం ఉంది పేద వాళ్ళంటె కొందరికి కోపం పేద వాళ్ళతో మాట్లాడితే. పేదలను తాకితే శని అంటుకుంటుందని భయం

అలాంటి మల్లమ్మ మొహం నిండ నవ్వు లాక్కొని "నీళ్లు తీసుకపోనా పెద్దమ్మా " అని నీల అడగ్గానే తనను పెద్దమ్మా అని పిలిచినందుకు మొహం చిట్లించలేదు సరికదా "తీసుకపో బిడ్డా " అంది.

"మీ అన్నకు పట్నంల నౌకరయిందట కదా?" అని అడిగింది

"అన్నతో పట్నం పోతరా ఇక్కడే ఉంటరా?" అని అడిగింది


"మీ అవ్వ శాన కష్టపడ్డది కాదు బిడ్డా! ' అంది

"ఇప్పుడు దానికేం కాలుమీద కాలేసుకొని రంగారంగా అనుకుంట బతుకుద్ది " అంది

"కుండ ఎత్తుకుంటవా ఎత్తనా!" అని అడిగింది

"అగు బిడ్డ ఇంత చింతకాయ తొక్కు ఎస్త కొంటపోతువూ " అంది

"ఓవ్వ రేవు అన్న వచ్చేటాలకె అన్నం కూర వండి పెడ్తనే- సావు కారింటికి పోయి బియ్యం తేనా '"




అని తల్లిని అడిగింది నీల

"వద్దు బిడ్డా పాతబాకీ అడుగుతాడే" అనలేకపోయింది ఎంకమ్మ.

కొడుకు రాగానే తమ తమ బాధ లేపి వాడికి తెలిసీకుండా తృప్తిగా భోజనం పెట్టాలని ఆ తల్లి మనసు తహ తహ పడుతోంది—

"ఉద్దెర రెండు శేర్లు బియ్యం ఇయ్యమని అడుగుబిడ్డా.... ఇయ్యక పోతే నేను ఎవ్వల్లన్నా బతిమిలాడి తెస్త తీయి..." అనిచెప్పింది

బెల్లంమీద వాలే ఈగల్ని, దోమల్ని కొట్టి కొట్టి మనుషుల్ని కూడా అలాగే ఈసడించుకోడానికి అలవాటు పడిన సుబ్బిసెట్టి... నీలను చూసి

"ఏం కావాలె పిల్లా.... మొహంమీద ఎంత తెలివి కనబడ్తాంది.... అప్పుడు నౌకరయిందనా!" అన్నాడు

"మా అవ్వ రెండు శేర్లు బియ్యం ఇయ్యమన్నది సేటు..."

"రెండుశేర్లుకావె నాలుగుశేర్లు తీసుకపో-ఏడికి పోతాయి ."

అసలు బరువు పావు తక్కువ నాలుగు కిలోలు సుబ్బిసెట్టి తరాజు మాత్రం నాలుగు కిలోలని తూకి పోసింది బియ్యం

బియ్యం పక్కకేచాలా? ఉప్పులు ఏం కావాలన్నా తీసుకపో-" అన్నాడు సుబ్బిసెట్టి.

నీల మొదట ఆశ్చర్యపోయినా ఆ తరువాత కావలసిన దినుసులు మరి కొన్ని తీసుకుంది

ఖాతా పుస్తకం తీసి పద్దు రాసుకున్నాడు సుబ్బిశెట్టి.

అమాంతం తమ బతుకు మలుపు తిరిగినట్లు అనిపించింది నీలకు.

గుడిసెవైపు నడుస్తుంటె కాళ్లు గాలిలో తేలిపోతున్నాయి....

సుబ్బిశెట్టికి దయ గల మొహం మొలిచినట్టు తల్లికి చెప్పడానికి ఆ అమ్మాయి వడి వడిగా నడవసాగింది

ం ం ం

పెచ్చులూడిన గోడలకు ఎర్ర మట్టి పూసింది ఎంకమ్మ.

ఎత్తుపల్లాల నేలనున్నగా అలికింది.

"పాలు పెరుగు కావాలంటే కొంటబో ఎంకక్కా...." ఇంటిదాకా వచ్చి చెప్పిపోయింది ముత్యాలు.

చెలమయ్య వొచ్చి వాళ్ళ చెలక వేరుశెనక్కాయలు పెట్టి పోయాడు. "అత్తా. బావొస్తె కాల్చిపెట్టు." అని వరుసలు కలిపాడు

"తిన్నారా చెల్లె" ఇటు మాట్లాడుతుంటే ఎటో చూసే రంగమ్మ తానే పలకరించింది.

"నీలక్క ఎక్కడికి పోయింది?"

"మా ఇంటికాడ సుద్దతెచ్చి ముగ్గు వేయరాదు పెద్దమ్మా...."

ఊరు తమను పట్టించుకుంటున్నట్లు అనిపించింది ఎంకమ్మకు.

ం ం ం

ఆ రాత్రి—

"పడుకోవే...." అని పదే పదే కూతురుని అందేకాని తన కంటికి విశ్రమిస్తేగా.

ఎప్పుడు తెల్లవారుతుందా....ఎపుడు కొడుకును చూసుకుంటానా అని కళ్లు ఆత్రుత పడుతున్నాయి.

"కడుపు చిన్నది చేసుకొని కళ్లు పెద్దవి చేస్కొని చదివిస్తివి...."


"తండ్రి పోయినా ఆ లోటు రాని వ్వక పిల్లల్ని పెంచితివి. నీ కష్టాలు బాసినాయి.... నువ్వు ఎదురు చూసిన రోజులు వచ్చినయ్....నీ శ్రమ వృధా పోలేదు ఎంకమ్మా...."

ఆ మాటలు ఆమె చెవుల్లో గింగురు మంటున్నాయి. తన కొడుకు ప్రయోజకుడయ్యాడని అందరూ అనడం ఎంకమ్మకు ఆనందంగాఉంది గర్వంగా ఉంది.

తూర్పు ఇంకా తెలతెల్లవారకముందే వెలుగురేఖలు ఇంకా చీకటి ముసుగును పూర్తిగా లాగివేయక ముందే ఎంకమ్మ వాకిలి ఊడ్చి కల్లాపి చల్లింది. ముగ్గులు పెట్టింది.

నీల అన్నం వండి కూరచేసింది. తలంటి స్నానంచేసి జడ వదులుగా అల్లుకుంది. చేమంతిపూలు పెట్టుకుంది

"అవ్వా! పొద్దటిబస్సుకు అన్న వచ్చిందేమో సూత్తానే." అని వూరి పొలిమేరదగ్గరకు పోయి నిల్చుంది.




ఆ వూళ్లోకి బస్సురాదు. రెండుమైళ్ళ దూరాన బస్సు దిగి వూళ్లోకి నడిచి రావాలి.

ఊరి పొలిమేరలో చెరువు గట్టుమీద నిల్చుంటె దూరంగా బస్సుదిగి వచ్చే జనం కన్పిస్తారు.

పొద్దుటి బస్సు వచ్చింది, వెళ్ళింది కాని నీల అన్న మాత్రం రాలేదు-

ఎదురు చూస్తూ అలాగే చెట్టుకాను కొని నిల్చింది నీల-

వూరు పండుగ హడావిడిలో ఉంది ఒల కళ్లు దారికి హత్తుకపోయాయి..

గుడిసెలో గుండె నిలవక మాటిమాటికి బయటికొచ్చి చూస్తున్నది ఎంకమ్మ.

చూసి చూసి....తనూ చెరువు కట్ట మీదకొచ్చి నిల్చింది-

రెండవ బస్సుకూడా వచ్చి వెళ్లి నట్టుంది-

గాజుల వీరయ్య వస్తున్నాడు..

పట్నం నుంచి గాజులు, రిబ్బన్లు తెచ్చి వూరిలో అమ్ముతుంటాడు వీరయ్య.

అతనికి ఎదురు వెళ్లి-

"వీరయ్య మావా మా అన్న

: కవితా వచనం :

## సూర్యుడు కిరణాల్ని విసర్జిస్తాడు !

ఇంట్లోకి ఒక కొత్తవస్తువు ఇవాళ చేర్చావనుకో! మనస్సులో ఒకకొత్త భావాన్నివాళ దూర్చావనుకో! లైబ్రరీలోకి ఒక కొత్త పుస్తకాన్ని వాళ దూర్చావనుకో, చాలా రోజులుగా పేరుకున్న, మాసిపోయిన, నలిగిపోయిన, ప్రాణంకోల్పోయిన వస్తువుల్ని బయటికి పారేయవూ? పారేయక పోతే ఏదీ చోటు? కొత్త కెరటాలకు పాత కెరటాలు చోటీయవూ? ఎండ రాగానే ముసురు మబ్బులు తప్పుకోవూ? కొత్తగా పొట్ట నింపుకోబోతూ పాతదాన్ని విసర్జించక పోవడం రోగం కాదూ? సూర్యుణ్ని చూడూ! కిరణాల్ని విసర్జిస్తాడు! చంద్రుణ్ని చూడూ! వెన్నెలనే వదిలివేస్తాడు! భూమిని చూడూ! బంగారాన్ని కూడా దాచుకోదు! తీగల్ని చూడూ! పరిమళాన్ని సైతం పారేయదు! పాతవ్యవస్థను వదిలేయి సమాజమా! కొత్త వ్యవస్థ వస్తుంది కనుక!

మిరియాల రామకృష్ణ

పించాడా?" అని ఆత్రంగా అడిగింది నీల.

వీరయ్య తలెత్తి నీలను వెంకమ్మని చూశాడు...

"ఆ.. కనిపించాడు," అన్నాడు మెల్లగా.

"నౌకరియిందట కదా.. మావా... ఇయ్యాల వత్తాసన్నడట"

"ఎవరు చెప్పిండ్లు తల్లీ! మిమల్ని పరిహాసం చేయడానికి అట్ల చెప్పి ఉంటరమ్మా.." అని ఆగి ఏదో చెప్పడానికి సంశయించసాగాడు...

"వీరన్నా. నా కొడుకు ఎట్లున్నడు వీరన్నా...." కంగారుగా అడిగింది ఎంకమ్మ

"మొగిలయ్యకు నౌకరి దొరక్క పిచ్చివాడిలా రోడ్లమీద తిరుగుతున్నా డమ్మా. ఊరికి పోదాం రమ్మని ఎంత చెప్పినా రానన్నాడు.."

ఆ మాట వినగానే ముందున్న చెరువు అమాంతం లేచొచ్చి మీద పడి నట్లయింది. తల్లిని చుట్టేసి బావురు మంది నీల "ఓవ్వ. అన్నా.." అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది.

ఎంకమ్మ మౌనంగా కనులు మూసు కుంది.

తుంపుల్లాంటి ఆ కళ్లలోంచి 'రేపు' కన్నీళ్లై చెంపలమీదికి జారింది. ★